క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



సదాశివనగర్: ఇటీవల నియామకమైన ఏఎంసీ చైర్మన్ సంగ్యా నాయక్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్‌కు ఎమ్మెల్యే మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తనపై ఉన్న నమ్మకంతో పదవిని అప్పగించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంపత్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

పురస్కారాలు అందజేత




కామారెడ్డి అర్బన్: రక్తదాతలను చైతన్యం చేస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహం బృందానికి తలసేమియా సికిల్ సొసైటీ నిర్వాహకులు ఆదివారం హైదరాబాద్‌లో ఉత్తమ పురస్కారాలను అందించారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు 3500 యూనిట్ల రక్తం సేకరించిన కామారెడ్డి రక్తదాతల సమూహం వ్యవస్థాపకుడు డాక్టర్ బాలుతో పాటు ప్రతినిధులు డాక్టర్ వేదప్రకాశ్, జమీల్, గంప ప్రసాద్, పి అనిల్‌కుమార్, వెంకటరమణకు నిర్వాహకులు డాక్టర్ సంగీతపాఠక్, అపూర్వగోష్, కోటపాటి రత్నావళి తదితరులు పురస్కారాలు అందజేశారు. ఉత్తమ రక్తదాతల సమూహం, చైతన్యం చేయడం, అధిక సంఖ్యలో రక్తదాన శిబిరాలు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడంపై తలసేమియా సికిల్ సొసైటీ అవార్డులను అందజేస్తోందని సమూహం వ్యవస్థాపకుడు బాలు అన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



కామారెడ్డి అర్బన్: రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి విద్యాపరిషత్ ట్రస్ట్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించే రెడ్డి ఆత్మీయ జిల్లా సమ్మేళనాన్ని పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి కోరారు. ఆదివారం ట్రస్ట్ జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించారు. ట్రస్ట్ ఆదాయ, వ్యయాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర విషయాలపై చర్చించారు. ఈనెల 15న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి పార్టీలకు అతీతంగా వివిధ రంగాల్లోని ప్రముఖులు హాజరుకానున్నట్లు జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, కార్యదర్శి కె రాజ్‌కుమార్‌రెడ్డి, కోశాధికారి సంతోష్‌రెడ్డి, ప్రతినిధులు మల్లారెడ్డి, కె గంగారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు



నాగిరెడ్డిపేట: మండలంలోని జప్తిజాన్కంపల్లిలో గంగమ్మతల్లి ఆలయ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలను సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ల బహూకరణ

భిక్కనూరు: దక్షిణ మండలంలోని సిద్దరామేశ్వరాలయానికి పురాం రాకేశ్ అనూష దంపతులు రూ. 60 వేలు విలువ చేసే ఫ్యాన్లను ఆదివారం అందజేశారు. భక్తుల సౌకర్యార్థం వీటిని అందించినట్లు పేర్కొన్నారు. అనంతరం రాకేశ్ దంపతులను అర్చకులు సన్మానించారు.

అ'పూర్వ' సమ్మేళనం



నాగిరెడ్డిపేట: మండలంలోని ఆత్మకూర్ హైస్కూల్ లో 2004–05 బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని చేపట్టారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు.



లింగంపేట ఊర చెరువు అలుగుపై పారుతున్న వరద



మెంగారం ఊర చెరువు అలుగుపై నుంచి పారుతున్న నీరు



నిండుకుండలా మారిన శబరిమాత చెరువు



తాడ్వాయి: కాళోజీవాడి శివారులో వాగు ఉధృతి

జిల్లాలో జోరు వాన

- ఉప్పొంగిన వాగులు, వంకలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- ఆగమైన జనజీవనం, రాకపోకలు బంద్



గాంధారి-బాన్సువాడ రహదారిపై ప్రవహిస్తున్న సర్వాపూర్ వాగు



లింగంపేట: అయిలాపూర్‌లో భారీ వర్షాలపై చాటింపు చేస్తున్న జీపీ సిబ్బంది

సాక్షి, నెట్‌వర్క్: కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి వివిధ చోట్ల వాగులు, వంకలు, పొంగి పొర్లుతున్నాయి. పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి పెద్ద చెరువు నిండంతో సమీపంలోని హౌసింగ్‌బోర్డు, గోస్కి రాజయ్య కాలనీల్లోకి వరద వచ్చి చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. లింగంపేట మండలంలోని నాగారం వద్ద పెద్దవాగు వంతెనపై నుంచి వరద ప్రవహిస్తోంది. లింగంపేటలో రెండు ఇల్లు కూలిపోయాయి. అయిలాపూర్‌లో, తాడ్వాయిలో వరద ఇళ్లలోకి చేరింది. బీబీపేట మండలం ఎడ్లకట్ట వాగు ఉధృతంగా ప్రవహించడంతో జనగామ-మాందాపూర్ గ్రామాల మధ్య, సదాశివనగర్ మండలం అడ్లూర్-ఎల్లారెడ్డి నుంచి రంగంపేట్‌కు వెళ్లే బీటీ రోడ్డుపై నీరు పారుతుండడంతో రాకపోకలు నిలిచి పోయాయి. రామారెడ్డిలోని ఎస్సీ కాలనీలో ఇళ్లలోకి నీరు చేరడంతో అధికారులు స్థానిక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రామారెడ్డి-కామారెడ్డి రోడ్డు రహదారిని మూసివేశారు. బాన్సువాడ మండలం కల్కి చెరువులోకి భారీ వరద రావడంతో తూమును పగులగొట్టి నీటిని తొలగించారు. నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్‌పల్లిలో ఉన్న దల్మాల్ కుంట చెరువుకు గండి పడటంతో పొలాల్లోకి వరద భారీగా చేరింది. గాంధారి-బాన్సువాడ ప్రధాన రహదారిపై సర్వాపూర్ వాగు వంతెన, గుర్జాల్ వాగు లోలెవల్ కల్వర్టుపై నుంచి వరద ప్రవహించడంతో, ఎల్లారెడ్డి-తిమ్మారెడ్డి గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. రాజంపేట మండలం కొండాపూర్ వద్ద నిర్మించిన నూతన బ్రిడ్జి వద్ద రోడ్డు కుంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రాజంపేట, గుండారంతో పాటు తండాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. భిక్కనూరు మండల కేంద్రంలోని బొబ్బిలి చెరువు 37 ఏండ్ల తర్వాత అలుగు పారింది. దోమకొండ మండలం లింగుపల్లి వద్ద రహదా రిపై భారీ వృక్షం విరిగిపడింది. బిచ్కుందలోని లో తట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎల్లారెడ్డి-బాన్సువాడ రహదారిపై భారీ వర్షానికి చెట్టు నేలకొరిగింది. డోంగ్లి మండలంలోని లింబుర్ వా డికి రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డిలోని సాయిబాబా ఆలయంలోకి వరద వచ్చి చేరింది. నాగిరెడ్డిపేట మండలంలోని పల్లె బోగుడతండా, ఎర్రకుంట తండాల్లోని చెరువుల అలుగులు పారడంతో పంటపొలాలకు వరద చేరింది. పాల్‌పేటలోని కోదండ రామాలయ సమీపంలో ప్రధాన రహదారిపై భారీ మర్రిచెట్టు కూలి పోయింది. మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లోని వాగులు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



ఎల్లారెడ్డి బీసీ కాలనీలో చేరిన వర్షపు నీరు



ఎల్లారెడ్డి: తిమ్మారెడ్డి శివారులో పోలీసుల బందోబస్తు



నాగిరెడ్డిపేట: ఎర్రకుంటతండాలో పొలాల్లోకి..



గోపాల్‌పేటలో రహదారిపై కూలిన మర్రిచెట్టు



బొమ్మన్‌దేవ్‌పల్లిలో చెరువుకు ఏర్పడిన గండి



నెమ్లిలో చెరువును తలపిస్తున్న పంట పొలాలు



అలుగు పారుతున్న కోనాపూర్ చెరువు



సిద్ధరామేశ్వరాలయానికి వెళ్లే దారిలో..



అలుగు పారుతున్న భిక్కనూరు బొబ్బిలి చెరువు



కామారెడ్డిలో రోడ్డుపై భారీగా నిలిచిన వరద



బాన్సువాడలోని వాసవీకాలనీలో..



కామారెడ్డి: జలమయమైన గాంధీ నగర్



కామారెడ్డి: సరంపల్లికి వెళ్లే రహదారిపై..



హౌసింగ్ కాలనీలో జాతీయ రహదారి బ్రిడ్జి కింది నుంచి ప్రవహిస్తున్న కామారెడ్డి చెరువు నీరు



కామారెడ్డి: సఖీ కేంద్రం ఎదుట..



రాజీవ్‌నగర్ కాలనీలో రోడ్డుపై పడ్డ చెట్టు



మాచారెడ్డి: పొంగి ప్రవహిస్తున్న పాల్వంచ వాగు



అలుగు పారుతున్న కామారెడ్డి పెద్ద చెరువు



దోమకొండ: నీట మునిగిన నల్లపోచమ్మ ఆలయం



రాజంపేటలో అలుగు పారుతున్న దేవుని చెరువు



వరద ఉధృతికి కొట్టుకుపోయిన కొచ్చెరువు వంతెన



భిక్కనూరు: అంతంపల్లి జాతీయరహదారి వద్ద..





సింగీతం రిజర్వాయర్ వరదను పరిశీలిస్తున్న అధికారులు



మహమ్మద్‌నగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు



కామారెడ్డి: అలుగు పారుతున్న అడ్లూర్ ఊర చెరువు



కామారెడ్డి: జీఆర్ కాలనీలో..



మధురానగర్‌లో రోడ్డుపై పారుతున్న వరద

కోనాపూర్ శివారులో నీటమునిగిన మొక్కజొన్న పంట

అడ్లూర్ ఎల్లారెడ్డి-రంగంపేట్ రోడ్డుపై..

సంతాయిపేట భీమేశ్వర వాగు ఉధృతి

వర్షంలోనూ సేవలు..

గాంధారి/ భిక్కనూరు: ఎడతెరిపిలేని వర్షంలోను వాగులు దాటి ఆదివారం అడవిలో మరమ్మతులు చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. గాంధారి నుంచి చద్మల్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉండడంతో సిబ్బంది వర్షంలోనే లైన్‌ను తనిఖీ చేసి నేరల్ శివారులో అడవిలో అంతరాయం ఉన్నట్లు గుర్తించి మరమ్మతులు చేపట్టారు. భిక్కనూరు మండల కేంద్రంలో ఉదయం 10గంటలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. స్పందించిన అధికారులు అంతరాన్ని గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. గంట వ్యవధిలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడంతో స్థానికులు సిబ్బందిని అభినందించారు.



నేరల్ శివారులో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

భిక్కనూరు బస్టాండ్ వద్ద..

వీఆర్ఏ, వీఆర్వోల వ్యవస్థ రద్దుతోనే ఇబ్బందులు

భిక్కనూరు: గత ప్రభుత్వం వీఆర్ఏ, వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయడంతోనే గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని మాజీ ఎంపీపీ జాంగారి గాలిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి మండల అధ్యక్షుడు బీంరెడ్డి, సీనియర్ నాయకుడు అంకం రాజుతో కలిసి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే వీఆర్ఏ, వీఆర్వోల వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

నాగిరెడ్డిపేట: మండల తహసీల్దార్‌గా శ్రీనివాస్ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పని చేసిన లక్ష్మణ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో కలెక్టర్ విచారణ చేపట్టి సస్పెన్షన్ చేశారు. ఈ మేరకు ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో డీఏవోగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరావుకు మండల తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. సిబ్బంది అభినందనలు తెలిపారు.

శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండొద్దు

బాన్సువాడ రూరల్: శిథిలావస్థకు చేరి, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లలో ప్రజలు నివాసం ఉండొద్దని బాన్సువాడ ఎంపీడీవో బషీరుద్దీన్ సూచించారు. మండలంలోని తాడ్కోల్‌లో ఆయన పర్యటించారు. ఆయన వెంట ఎంపీవో సత్యనారాయణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి,కారోబారి హన్మాండ్లు ఉన్నారు.

మాచారెడ్డి: మండలంలోని ఘన్‌పూర్‌లో వర్షానికి కూలడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లను అధికారులు ఆదివారం ఖాళీ చేయించారు. తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ బాసిత్ ఆ గృహాల్లో నివాసముంటున్న 35 మందిని గ్రామంలోని పాఠశాలలో ఆశ్రయం కల్పించారు.

బాధితులకు పునరావాసం

నిజాంసాగర్: ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇల్లు కూలిన బాధితులకు అధికారులు పునరావసం కల్పించారు. అలాగే జుక్కల్ మండలానికి చెందిన ఓ ఇల్లు కూలడంతో ఎంపీడీవో శ్రీనివాస్ బాధిత కుటుంబానికి పునరావసం కల్పించారు.

సంక్షిప్తం

పంటల్లో నీరు ఆగకుండా చూడాలి

బిచ్కుంద: కురుస్తున్న వర్షాలకు రైతులు తమ పొలాల్లో నీరు నిలువకుండా చూసుకోవాలని ఏవో రాజలింగం సూచించారు. ఇప్పటి వరకు పంటలకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. పొలాల్లో నీరు ఆగి ఉంటే వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. లేకుంటే పంట కుళ్లిపోయే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం సోయా, వరి, పత్తి, మినుము పంటలు బాగున్నాయని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పెసర పంటనూర్పిళ్లు కొనసాగుతున్నాయని, వర్షం తగ్గిన తర్వాత నూర్పిళ్లు చేసుకోవాలన్నారు. నూర్పిళ్లు చేసిన రైతులు ఇళ్లల్లో గాలికి ఆరబెట్టాలని సూచించారు.

దరఖాస్తు చేసుకోవాలి

ఎల్లారెడ్డి: విద్యుత్ మీటర్లు లేని పేద కుటుంబాల వారు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఏఈ సత్యనారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీపీఎల్ కుటుంబానికి చెందిన వారు ఆధార్ కార్డుతో వచ్చి సబ్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. రూ. 825కు విద్యుత్ మీటర్ అందించనున్నట్లు పేర్కొన్నారు.

అనారోగ్యానికి గురైన గుర్తుతెలియని వ్యక్తి

సదాశివనగర్: మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో ఓ గుర్తు తెలియని వ్యక్తి అపస్మారకస్థితిలోకి వెళ్లడంతో స్థానికుల సమాచారం మేరకు చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై రంజిత్ ఆదివారం తెలిపారు. ప్రస్తుతం కామారెడ్డి ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మురుగునీటిని తొలగించాలి

కామారెడ్డి క్రైం: గడిచిన రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురియడంతో పాటు మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలకు అవకాశం ఉన్నందున పంట పొలాల్లో నుంచి మురుగునీటిని తీసివేయడం మంచిదని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచన ఉందన్నారు. పంట పొలాలకు మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు.

ఆరెపల్లి తండాలో ఘనంగా తీజ్

రాజంపేట: మండలంలోని ఆరెపల్లి తండాలో తీజ్ ఉత్సవాలను తండావాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యువతులు గోధుమ మొలకల బుట్టలను నెత్తిపై పెట్టుకుని నృత్యాలు చేశారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చే శారు. తండాపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కామారెడ్డి టౌన్: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని యోగాభవన్‌లో నిర్వహించారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ గంగారెడ్డి కార్యక్రమానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నీలం లింగం, ప్రధాన కార్యదర్శిగా ఎస్ వెంకటరమణ, కోశాధికారిగా బి రామస్వామి, అలాగే రాష్ట్ర కౌన్సిలర్స్‌గా శ్రీనాథ్, నాగేశ్వరరావు, రాజేంద్ర ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మోహన్, నరేశ్ వ్యవహరించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నాయకులు పాల్గొన్నారు.